www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 20 జూన్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

డిఎంహెచ్ఒకు సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

సమ్మె నోటీసు ఇస్తున్న ఆశా వర్కర్లు

వచ్చే నెల 9న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేస్తూ సమ్మె తలపెట్టినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి దుర్గారావు దొరకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ మేరకు ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్తేర్ రాణి, ప్రధాన కార్యదర్శి మలక సుభాషిని, సభ్యులు ఉమామహేశ్వరి ఇందిరా, ఈశ్వరి దేవి, శాంతి తదితరులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కలిసిన వారిలో ఉన్నారు.

వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ షురూ

- రూ.1650 కోట్లతో తాగునీరు అందించేందుకు సన్నాహాలు
- రెండేళ్లలో పూర్తిచేసేందుకు చర్యలు

ప్రజాశక్తి- రాజోలు

ప్రజలకు సురక్షిత తాగునీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గోదావరి జలాలు శుద్ధి చేసి ఇంటింటికీ అందించేలా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు చేయనుంది. ఒకవైపు గోదావరి కాలువల్లో రెట్టింపవుతున్న కాలుష్యం.. మరోవైపు వేసవిలో శివారుకు తాగునీరు అందని దుస్థితి.. వీటన్నింటికీ ముగింపు పలుకుతూ ఇప్పటికే 'జల్జీవన్ మిషన్'లో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఇంటింటా కుళాయిల ఏర్పాటు పనులు వేగంగా చేస్తోంది. దీంతోపాటు 'డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ఇన్ కోస్టల్ ఏరియా' అనే బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. జల్‌జీవన్ మిషన్లోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50శాతం నిధులతో చేపట్టనున్న ఈ మెగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు కాంట్రాక్టును మేఘా ఇంజినీరింగ్ సంస్థ దక్కించుకుంది. రూ.1,650 కోట్లతో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాతో పాటు కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల పరిధిలోని 11 నియోజకవర్గాలు.. 32 మండలాల్లోని 451 గ్రామాలకు తాగునీరందించేందుకు సన్నాహాలు చేస్తోంది.సుమారు 25 లక్షల మందికి నేరుగా గోదావరి నుంచి తాగునీరు అందించనుంది. రెండున్నరేళ్లలో దీనినిర్మాణం పూర్తి కానుంది.

ఏం చేస్తారంటే..!

ధవళేశ్వరం వద్ద నీటిని శుద్ధి చేసే వ్యవస్థను ఏర్పాటుచేసి గోదావరి జలాలను ట్రంకు లైన్ల ద్వారా అతిపెద్ద షంపులకు పంపిస్తారు. అక్కడి నుంచి ఓవర్హెడ్ రిజర్వాయర్ల ద్వారా నాలుగైదు గ్రామాలకు సంబంధించిన మినీ షంపులకు పంపిణీచేస్తారు. అనంతరం పైపులైన్ల ద్వారా ఇంటింటా కొళాయిలకు చేరుతుంది. ఈ మొత్తం వ్యవస్థ ఎక్కడా బహిరంగంగా కనిపించదు. తొలి దశలో రూ.1,650 కోట్లతో పి.గన్నవరం, రాజోలు, అనపర్తి, కాకినాడ గ్రామీణం, పెద్దాపురం నియోజకవర్గాలకు తాగునీరు అందించే పనులు పూర్తిచేస్తారు. బెల్లంపూడి, అనపర్తి సమీపంలోని లక్ష్మీపురం వద్ద రెండు అతిపెద్ద సంపులు ఏర్పాటుచేస్తారు. ఈ పనులు పూర్తయిన తరువాత రెండో దశలో కొత్తపేట, అమలాపురం, ముమ్మిడివరం, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలకు ప్రాజెక్టును నిర్మించి నీరు సరఫరా చేస్తారు. తద్వారా కలుషిత నీటి సమస్యలు ఉండవని, ప్రయివేటు ప్లాంట్లపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు ను రెండు సంవత్సరాలలో పూర్తి చేసి అన్ని నియోజకవర్గాలకు దశలవారీ రక్షిత జలం సరఫరా చేస్తారని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్ డబ్ల్యుఎస్ ఇఇ సిహెచ్ఎన్వి.కృష్ణారెడ్డి తెలిపారు.



వాటర్ గ్రిడ్ నమూనా

నాలుగు ఇన్‌లెట్‌లు

డెల్టా వాసులకు నేరుగా తాగునీరు తరలించేందుకు బ్యారేజీ ప్రాంతంలో నాలుగు ఇన్లెట్లు నిర్మించనున్నారు. మధ్య డెల్టాలోని 16 మండలాలకు (కోనసీమ జిల్లా) బొబ్బర్లంక వద్ద ఇన్లెట్ ఏర్పాటు చేయనున్నారు. తూర్పు డెల్టాలోని ధవళేశ్వరం వద్ద మూడు ఇన్లెట్లు నిర్మించనున్నారు. ఇక్కడి నుంచి ఆలమూరు, కపిలేశ్వరపురం, మండపేట, రాయవరం,రామచంద్రపురం, కె.గంగవరం (కోనసీమ జిల్లా), సామర్లకోట, కరప, తాళ్లరేవు, కాజులూరు (కాకినాడ జిల్లా), రాజమహేంద్రవరం రూరల్, కడియం (తూర్పు గోదావరిజిల్లా)లకు నీరు అందుతుంది.

వాటర్ గ్రిడ్ నమూనాను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ (ఫైల్)

వాటర్ గ్రీడ్‌తో తాగునీటి సమస్యలు తలెత్తవు

ఈ వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటి సమస్యలు తలెత్తవు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా 60 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణం జరుగుతుంది. ధవళేశ్వరం ప్రాజెక్టు నీటిని బొబ్బర్లంక గోదావరిలో ఏర్పాటు చేసే ఇన్టేక్ వెల్ నుంచి ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని తరలించి ఆత్రేయపురం మండలం వెలిచేరులో ఏర్పాటుచేసే 75 ఎంఎల్డీ ట్రీట్ మెంట్ ప్లాంట్ కు తరలించి శుద్ధి చేస్తారు. ఆ నీటిని 5 మీటర్ల సామర్థ్యంతో ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నియోజకవర్గానికి సరఫరా చేయనున్నారు. ఈ భారీ ప్రాజెక్టులో 30 శాతం నిధులు రాజోలు నియోజకవర్గానికి కేటాయించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రాజోలు నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉండదు.

-దేవ వరప్రసాద్, ఎంఎల్ఎ, రాజోలు

27వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - మండపేట

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె గురువారం 27వ రోజుకు చేరింది. మండపేట పురపాలక సంఘం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం లో కార్మికులు నిరసన తెలిపార . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వం జీతాలు పెంచి ఆదుకోవాలన్నారు. ఏళ్ల తరబడి ఎన్నో సమస్యలతో సతమవుతున్న తమను ప్రభుత్వం అన్ని విధాల గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కప్పల అన్నవరం, పిట్టా ప్రవీణ్ కుమార్, సైనం భాస్కరరావు, మందపాటి గన్నియ్య, వెంకటేశ్వర్లు, తలాటి వెంకన్న, వాసంశెట్టి వాసు, వాసంశెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో నిరసన తెలుపుతున్న కార్మికులు

జాబ్ మేళాలో 20 మంది ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎంఎస్ఎన్ లేబరేటరీ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 60 మంది విద్యార్థులు పాల్గొనగా 20 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.వి.ఎన్ మనోహర్ తెలిపారు. వీరికి ఎంఎస్ఎన్ లేబరేటరీస్ సంస్థ ప్రతినిధులు శివరాం ప్రసాద్, కర్రీ లక్ష్మీనారాయణ ఉద్యోగ పత్రాలను అందించారు. వీరికి వార్షిక వేతనం రూ2.5 లక్షలు అని తెలిపారు. ఉద్యోగాలకు అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ మనోహర్, కరస్పాండెంట్ కెవిఆర్. ఏన్ నరసింహారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ వై.వరప్రసాద్, వైస్ ఛైర్మన్ కె.ప్రవీణ్, ఛైర్‌పర్సన్ మల్లిపూడి విజయలక్ష్మి, ఎండి కె.శ్రావణ్ దిలీప్, అధ్యాపకులు ఎ.వాణి, జి.భవాని, కె.దివ్య, ఎం.హేమావిజిత, ఎం.అఖిల్ కుమార్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందుకున్న ఎంపికైన విద్యార్థులు

ఉపాధ్యాయుడు నాగరాజు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉపాధ్యాయ వృత్తిలో నాగరాజు అందించిన సేవలు అభినందనీయమ పలువురు వక్తలు కొనియాడారు. భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జడ్‌పి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన పచ్చిమాల శివనాగరాజు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శివనాగరాజు దంపతులను గురువారం.సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివ నాగరాజు దంపతులను సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి, మాజీ జడ్‌పిటిసి రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ దంపతులు, పిఎంసి ఛైర్మన్ గుర్లింక చిన్న, ఎంఇఒ లు కె.కిరణ్ బాబు, ఎస్.సత్య కృష్ణ, హెచ్‌ఎం నూకల సత్యనారాయణ తదితరులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

ఉపాధ్యాయుడు శివ నాగరాజు దంపతులకు సత్కారం

75 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఎర్ర పోతవరం గ్రామంలో గురువారం అంజన మల్టీస్పెషలిటి దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ సలాది వీర వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు, టూత్ పేస్టులు, మౌత్ వాష్‌లు, సుమారు రూ.10వేల విలువైన మందులను పంపిణీ చేశారు. ఎర్ర పోతవరం, బాలాంతరం, శివల, వేగాయమ్మ పేట నుంచి దంత సమస్యలపై పలువురు వైద్య శిబిరానికి హాజరయ్యారు. డాక్టర్ పి.మన్విత, డాక్టర్ జి.లావణ్య, డాక్టర్ చందు, బి.సూర్య హేమంత్ తదితరులు సేవలు అందించారు. డాక్టర్ సలాది వెంకటేష్ మాట్లాడుతూ దంత వైద్యం అందరికీ అందుబాటులో ఉందని, నోరు బాగుంటే అనేక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చున్నారు. పలువురు గ్రామ ప్రముఖులు హాజరయ్యారు.

ఉచిత వైద్య శిబిరంలో దంతాలను పరీక్షిస్తున్న డాక్టర్ వెంకటేష్

సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీరు అందిస్తూ ఎటువంటి అసౌకర్యం లేకుండా డ్రెయినేజీ, జల వనరులు, వ్యవసాయ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జల వనరులు డ్రైనేజీ వ్యవ సాయ శాఖ అధికారుల తో సమావేశం నిర్వ హించి ఖరీఫ్ సన్నద్ధత నారుమల్లు ఏర్పాటు సాగునీరు సరఫరా అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే, పంట నిలబడే ఉండే 1318 వరి వంగడాలను అందిస్తూ సాగును లాభదాయకంగా మార్చాలని ఆదేశించారు. జలవనరుల ఇంజనీర్లు నారు మల్లు శ్రీ వరి సాగుకు కాలువ ల చిట్ట చివరి ఆయకట్టు వరకు సమృద్ధిగా సాగు నీరు సరఫరా చేసి రైతాంగానికి అండగా భరోసాగా నిలవాలన్నారు. డ్రెయినేజీ ఇంజనీర్లు రైతులు తమ పంట సాగు క్షేత్రాలలో మురికి నీటి నిల్వ లేకుండా చర్యలు గైకొనాలని ఆదేశించారు అభ్యుదయ రైతుల సహ కారంతో నరేగా అనుసం ధానంతో ఏటి కాలువలు డ్రైనేజీ గట్లపై సుమారు నాలుగు అడుగుల వెడ ల్పుతో కూరగాయల సాగును ప్రోత్సహించాల న్నారు. ప్రకృతి సేంద్రియ విధానాలపై రైతాంగం దృష్టి సారించేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. మండలాల వారీగా ఖరీఫ్ సాగులో ఉన్న ఇబ్బందులపై అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పరిష్కారం కానీ పెద్ద తరహా ఫిర్యాదులను జిల్లా స్థాయికి తీసుకు రావాలన్నారు. జూలై 15 నాటికి గోదావరి వరదకు సంబంధించి చేపట్టిన మర మ్మతు పనులను పూర్తి చేయడంతో పాటు వరద సహాయక చర్యలకు సమాయత్తం కావాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో సేంద్రీయ ఉత్ప త్తులకు మంచి డిమాండ్ ఉందని ఆ దిశగా ప్రకతి సేంద్రి య వ్యవసాయ సాగును ప్రోత్సహిస్తూ వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చాలన్నారు. కాలువ లలో డ్రెయినేజీలలో గుర్రపు డెక్క తదితర పూడిక తీత పనులను వేగవంతం చేస్తూ రైతులకు సాగులో అన్ని విధాల తోడ్పాటు నందించి అండగా నిలవాలన్నారు. మండలాలు వారిగా సాగునీటి సరఫరా పై ఆరా తీశారు. రైతాంగానికి వ్యవసాయ యాంత్రీకరణ, శ్రీ వరి సాగు విధానాల ద్వారా ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించి దిగుబడులను పెంచాలన్నారు. నారుమల్లు వేసి జూలై మొదటి వారం నుండి వరి నాట్లు పడేలా రైతాంగాన్ని ప్రోత్సహిం చాలన్నారు. గోదావరి ఏటిగట్లు బలహీనంగా ఉన్నచోట్ల బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోదావరి హెడ్ వర్క్స్ ఇఇ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జల వనరుల శాఖ డిఇ వెంకటేశ్వరరావు, డ్రెయినేజీ విభాగం ఇఇ ఎంవి.కిషోర్, ఆర్అండ్‌బి ఇఇ బి.రాము తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

యోగాంధ్ర పాటల పోటీల్లో నిత్యశ్రీకి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - పి.గన్నవరం

విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 16 నుంచి 18 వరకూ జరిగిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో జరిగిన పాటల పోటీలలో పి.గన్నవరం పంచాయతీకి చెందిన నిత్య శ్రీ దన్యకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం విజయం సాధించింది. ఈ సందర్భంగా అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆర్.మహేష్ కుమార్ అవార్డు గ్రహీత నిత్య శ్రీ దన్య ను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం, మెమెంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పి.గన్నవరం ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఆయుష్ డిపార్ట్మెంట్ కారుపాటి విజయకుమారి, శ్యామ్ సుందర్, సిహెచ్‌డిఎస్ఎన్.జ్యోతి తదితరులు పాల్గొని అభినందించారు.

అవార్డు గ్రహీత నిత్య శ్రీ దన్యను సత్కరించిన కలెక్టర్

కార్టూ'నిజం'



ఆక్వా రైతుపై చర్యలకు గ్రామస్తుల డిమాండ్

ప్రజాశక్తి - కాట్రేనికోన

చేపల చెరువులు సాగు పేరుతో అనుమతులు పొంది రొయ్యల సాగుకు పూనుకుని గ్రామాన్ని కలుషితం చేస్తున్న ఆక్వా రైతు కొండేటి వెంకటేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని గొరగనమూడి గ్రామానికి చెందిన దళిత పేట గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చెరువులు వద్ద ఆందోళనకు దిగారు. తమ గ్రామంలో నివాశ గహలకు సమీపంలో కొండేటి వెంకటేశ్వరరావు 10 సంవత్సరాల క్రితం చెరువులు తవ్వేందుకు సిద్ధపడగా గ్రామస్తులు ఆందోళనతో రైతు వెంకటేశ్వరరావు ఆక్వా సాగు చేపట్టనని, చేపల చెరువులు గా సాగు చేపడతానని పెద్దల సమక్షంలో గ్రామస్తులకు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చాడు. దీంతో చెరువులు తవ్వకానికి గ్రామస్తులు ఒప్పుకున్నారు. అప్పటిన ఎండి నేటి వరకు చేపల సాగు చేపట్టి ఇటీవల కాలంలో వాటిని ఆక్వా చెరువులుగా మార్చు చేసేందుకు పనులు చేపట్టడంతో గ్రామస్తులు గురువారం ఆందోళనకు దిగారు. ఈ చెరువులను ఆక్వా చెరువులుగా మార్చి ఉప్పునీటితో సాగు చేపట్టడం ద్వారా గ్రామమంతా కలుషితమై జన జీవనానికి ఇబ్బందిగా మారుతుందన్నారు. పిల్లలు, గర్భిణులు సైతం కలుషిత నీటితో రోగాలు భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ చెరువుల వద్ద ఉప్పునీటి బోరుబావులను ఏర్పాటు చేస్తున్నారని, రేడియేటర్లను సిద్ధం చేస్తున్నారని తెలుసుకుని గ్రామస్తులు పనులను అడ్డగించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఆక్వాసాగును నిలుపుదల చేయాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

ఆక్వా చెరువు పనులు ఆపాలంటూ ఆందోళన దిగిన గ్రామస్తులు

తాగునీరు అందక ప్రజల అవస్థ

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని తీర ప్రాంత మత్స్యకార గ్రామమైన బలుసుతిప్ప గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్‌సి కాలనీకి తాగునీరు పూర్తిస్థాయిలో అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తాగేందుకు నీళ్ల రాకపోవడంతో అవస్థ గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలంటూ సిపిఎం దృష్టి కి గ్రామస్తులు తీసుకురావడంతో ఈ విషయాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుబ్రమణ్యం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం కావడంతో గ్రామంలో తాగునీరు సరఫరా పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యుఎస్ జెఇని వివరణ కోరగా స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో పిడబ్ల్యుఎస్ స్కీం కింద చెరువు ఉందని దానిలో ముందస్తు నీరును స్టాక్ పెట్టుకోక పోవడం జరిగిందని తెలిపారు. ఆ గ్రామంలో అన్ని అవసరాలకు ఈ నీరు కావాలని దానిలో భాగంగా చెరువులో ఉన్న తాగునీరు తొందరగా ఉపయోగించడంతో చెరువు ఎండిపోయిందన్నారు. అయినప్పటికీ గ్రామస్తులు ఇబ్బందులకు గురవకూడదనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయంగా కందికుప్ప సిపి డబ్ల్యుఎస్‌స్కీం చెరువు నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నామని, కొంతమంది మోటార్స్ బిగించడంతో మోటర్ లేని వారికి నీరు దొరకడం లేదన్నారు. స్థానిక ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు చొరవతో ప్రత్యామ్నాయం ఆలోచన చేసి గ్రామానికి త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో గ్రామంలోని ప్రజలకు తాగునీరును తరపున చేయాలని లేని యడల గ్రామ ప్రజలను ఐక్యం చేసి పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాశి సుహాసిని, కాశి భవాని, కాశి రమణమ్మ, ఇసుక పట్ల సీత, ఇసుక పట్ల మధుసూద, కాకర నాగలక్ష్మి ,కాకర భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బలుసుతిప్ప శివారులో తాగునీటి కోసం మహిళల ఇబ్బందులు

ఉప్పునీటి సమస్య పరిష్కారానికి కృషి

ఉప్పలగుప్తం మండల రైతులతో ఎంపీ హరీష్

ప్రజాశక్తి - అమలాపురం

ఎన్నో ఏళ్లుగా రైతుల పంట పొలాల చొచ్చుకుపోతున్న ఉప్పునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఉప్పలగుప్తం మండలం రైతులకు టిడిపి పార్లమెంటరీ విప్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ తెలిపారు. అమలాపురం నియోజకవర్గంలోని ఉప్పలగుప్తం మండలంలో మెయిన్ డ్రైన్ నుండి సముద్రంలో కలసే డ్రెయిన్ కాలువ పూడుకుపోవడం, కాలువ గట్లు బలహీన పడడంతో మండలంలోని అన్ని గ్రామాల పంట పొలాల్లోకి సముద్రపు నీరు చేసి పంట నష్టం జరగడమే కాకుండా కొబ్బరి చెట్లు సైతం దెబ్బతింటున్నాయని ఎంపీ హరీష్‌ను ఆయన నివాసం వద్దకలసిన రైతులు వాపోయారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని కోరడంతో త్వరలో సమస్య ప్రాంతాన్ని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు శాశ్వత పరిష్కారం చేయడాని సమస్యను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళతానని ఎంపీ రైతులకు తెలిపారు.


ఎంపీకి వినతిపత్రం అందిస్తున్న ఉప్పలగుప్తం మండల రైతులు

పరిశుభ్రతతోనే అతిసార వ్యాధి నిర్మూలన

ప్రజాశక్తి - ఆలమూరు

పరిసరాల పరిశుభ్రతతో అతిసార వ్యాధిని నిర్మూలిద్దాం పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ డి.సాయి కిషోర్, డాక్టర్ ఎన్.లక్ష్మి స్నేహ, డాక్టర్ బి.అనంత రామకష్ణ అన్నారు. జూన్ 16 నుంచి జూలై 31 వరకు జరిగే అతిసార నిర్మూలన దినోత్సవాలలో భాగంగా మండలంలోని పెదపల్ల, చొప్పెల్ల పిహెచ్సిల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ గురువారం వారి సమక్షంలో నిర్వహించారు. ముందుగా బాలల్లో ఈ వ్యాధిని గుర్తించే విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. ఇందులో ఈ వ్యాధి సోకిన వారికి తల్లిపాలు త్రాగక పోవడం, పల్చటి విరోచనాలు, మూర్ఛ, జ్వరం, మలంలో రక్తం, అరికాళ్ళు అరిచేతులు పసుపు పచ్చ రంగులో ఉండటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నివారణకు శరీర, పరిసరాల శుభ్రతతో పాటు విటమిన్ ఎ, ఒఆర్ఎస్, స్వచ్ఛమైన తాగునీరు, తల్లిపాలు వంటి వాటితో నివారించవచ్చు అన్నారు. సోకిన వెంటనే వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె.జ్యోతికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు బి.సూర్యనారాయణ, రాజా అక్కుల, సిహెచ్ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు,ఎంపీహెచ్ఎస్ లు శివ ప్రసాద్, మణి, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

పెదపల్లలో వైద్య అధికారులు, సిబ్బంది అవగాహనార్యాలీ

చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బాధిత కుటుంబాలక కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం మండలం బండారులంక కు చెందిన సీనియర్ టిడిపి కార్యకర్త నల్లా ఈశ్వరికి ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం లో ఒళ్లు కాలిపోయింది. ఆమె చికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.50,800 చెక్‌ను ఎంఎల్ఎఎ ఆనందరావు బాధితురాలు భర్త సత్యానందంకు గురువారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చిక శ్యామ్, శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, టిడిపి నాయకులు పెనుమాల ఏడుకొండలు చేనేత సమస్యలు పరిష్కరించాలని, బండారులంక డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కషి చేయాలని ఎంఎల్ఎ ఆనందరావును కోరారు. ఆయన మాట్లాడుతూ జిల్లా హ్యాండ్లుమ్ అధికారుల సమావేశం బండారులంక లో ఏర్పాటుచేసి సమస్యలను చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారు. అలాగే డంపింగ్ యార్డ్ కు సుమారు 10 లేక 15 ఎకరాలు సమీకరించి అమలాపురం చుట్టు పక్కల గ్రామాల డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి మంత్రి నారాయణతో సంప్రదింపులు జరుగుతున్నాయి, త్వరలోనే ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాశిన చిన్న, కాసిన బాబీ, కొండా రాజు, బల్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

ప్రజాశక్తి - కొత్తపేట

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి అధినేత వైఎస్.జగన్, అ పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారని టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. గురువారం బాబ్జి ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు భయం కలిగించే రీతిలో, అధికారంలోకి వస్తే, చూస్తామంటూ వైసిపి నాయకులు ఫ్లెక్సీలు కడుతున్నారని అన్నారు. గ్రామాల్లో సైతం వైసిపి నేతలు ఇదే ధోరణి అవలంబించాలని ఆ పార్టీ కోరుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలుతో ప్రతిపక్షంలో ఆందోళన పెరుగుతోందన్నారు. కూటమి రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేస్తోందన్నారు. అరాచక వాదులకు అడ్డుకట్ట వేసేలా పోలీసు యంత్రాంగం పనిచేయాలని కోరారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో మొదటి దశలో ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి ఉచితంగా అనువైన గృహాలలో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు కొరకు ఎంపికైన ట్రాన్స్కో అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రాధాన్యత క్రమంలో చర్యలు ఏజెన్సీలు ద్వారా తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు డిఎల్‌డిఒలు, ఎంపిడిఒలు, ఎపి ట్రాన్స్కో అధికారులతో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుకు ఎస్‌సి, ఎస్‌టి గృహాల సర్వే పురోగతిపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ క్రింద సౌరశక్తి ద్వారా ప్రతి నెల 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించ డానికి కేంద్రం ప్రవేశపెట్టిన పథకమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులకు రూఫ్ టాప్ కు అనువైన గృహాలను ఎంపిక చేస్తూ ఉచితంగా ప్రాజెక్టులను ఏర్పాటు చేసి విద్యుత్ బిల్లులను ఆదా చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదొక అద్భుతమైన పథకమని దీని ద్వారా నిరుపేద వినియోగదారులు తాము జనరేట్ చేసే విద్యు త్తులో వినియోగం పోగా మిగిలిన విద్యుత్తు కు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పూర్తయి న తర్వాతమీ బ్యాంకు ఖాతాకు 30 రోజుల్లో రాయితీ నిధులు జమ అవుతాయన్నారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలు మినహా మిగిలిన వారు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అయ్యే మొత్తం వ్యయం పై 90 శాతం బ్యాంకులు ఎటు వంటి పూచీకత్తు లేకుండా సిబిల్ రేటింగ్ బట్టి ఎటువంటి ప్రయా సలు లేకుండా ఒకే రోజు రుణం మంజూరు చేస్తారన్నారు. లబ్దిదారుడు మొత్తం యూనిట్ ఖరీ దులో 10 శాతం వాటాగా చెల్లించాల్సి ఉంటుందన్నారు ప్రభుత్వ రంగ బ్యాంకులు 6.75 శాతం సబ్సిడీ వడ్డీ రేటుతో రుణాలు అందిస్తాయని, ఈ రుణం కేవలం ఐదేళ్లలో తీరిపోతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ను మీరు వాడుకోగా మిగిలిన విద్యుత్కు యూనిట్ రూ.2.09 వంతున సంస్థ డబ్బులు చెల్లిస్తుంద న్నారు కరెంట్ బిల్లు ఖర్చు భారం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆసరా నిలుస్తాయన్నారు కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకాన్ని ఉపయోగించు కుంటే ఏకంగా 25 సంవ త్సరాల పాటు పైసా విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా వెసులుబాటు కలిగే అవకాశం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డీవోలు విజయ కుమారి రాజేశ్వరరావు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ట్రాన్స్కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సమావేశంలో వివరాలు తెలుపుతున్న డిఎస్‌పి ప్రసాద్

అంతర జిల్లా నేరస్తుల అరెస్టు

ప్రజాశక్తి - అమలాపురం

ఎటిఎంల వద్ద మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర జిల్లా నేరస్తులను గురువారం అమలాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అమలాపురం డిఎస్‌పి టియస్‌ఆర్‌కె.ప్రసాద్ ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. కొంతమూరుకు చెందిన పల్లా సురేంద్రకుమార్, విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన తాడ్డి లక్ష్మణరావు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రిపోర్ట్ అయిన పలు ఎటిఎం సెంటర్లలో డబ్బులను తీసుకొని వడానికి వచ్చే వారిని ఏదో విధంగా మభ్య పెట్టి వారి పిన్‌ను చూడడం గాని, డబ్బులు తీసుకోవడం రాని వారి వద్ద నుండి పిన్‌ను తెలుసుకొని నిందితుల వద్ద ఉండే నకిలీ ఎటిఎం కార్డును వారికి ఇచ్చి వారి అసలు ఎటిఎం దొంగిలించేవారన్నారు. దానితో వారి అకౌంట్‌లో ఉండే డబ్బులను విత్ డ్రా చేసి చోరీలకు పాల్పడేవారన్నారు. వీరిని గురువారం పోలీసులు అరెస్ట్‌చేశారన్నారు. వారి వద్ద నుంచి అమలాపురం టౌన్ పోలీస్‌స్టేషన్ - 7, ముమ్మిడివరం-1, రావులపాలెం-1, నగరం-1, పామర్రు-1, రామచంద్రపురం-1, ఆత్రేయపురం-2, తణుకు-1కు సంబంధించి, 15 కేసులలో మొత్తం రూ.5 లక్షల నగదు, 24 నకిలీ ఎటిఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.వీరబాబు, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర కుమార్ నేతృత్వంలో అమలాపురం టౌన్ ఎస్‌ఐ కిషోర్ బాబు, స్టేషన్ సిబ్బంది, క్రైమ్ ఎస్‌ఐ బాలకృష్ణ, క్రైమ్ సిబ్బంది సహాయంతో సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితులను అరెస్ట్ చేశామన్నారు.

సెల్‌ఫోన్ షాప్‌లో భారీ చోరీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక పెద్దాపురం రోడ్‌లో జగ్గమ్మగారి పేటలోని వినాయక మొబైల్ యాక్సెసరీస్ షాపులో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగింది. షాపు షట్టర్ ఎత్తి రూ.8 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు, కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.80 వేల నగదును గుర్తు తెలియని దొంగలు అపహరించుకుపోయారు. పోలీసులు, షాపు యజమాని జి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో వినాయక మొబైల్ షాప్‌ను మూసి యజమాని వెళ్లిపోయారు. తిరిగి గురువారం ఉదయమే షాపు తెరిచి ఉన్నట్లు పక్కనే గల పలువురు యజమానికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. దీంతో అతను వచ్చి చూడగా షటర్‌ను వంచి లోపలి తాళాలు తొలగించి పెకిలించి ఎవరో చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీం వచ్చి వేలిముద్రలను సేకరించారు. డాగ్ స్క్వాడ్‌తో దొంగల ఆచూకీ కోసం చర్యలు చేపట్టారు. షాపులో సుమారు రూ. 8 లక్షల విలువైన సెల్ ఫోన్లు, రూ. 80 వేల నగదు చోరీకి గురయ్యిందని యజమాని సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సిఐ ఎ.కృష్ణభగవాన్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కడియం

కడియం మండలం వేమగిరి జాతీయ రహదారిపై పాయింజ్ దాబా కూడలి వద్ద, స్థానిక కోకోకోలా ఫ్యాక్టరీ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్లు కడియం ఎస్‌ఐ దుర్గాప్రసాద్ తెలిపారు. బొమ్మూరు వైపు నుంచి రావులపాలెం వైపు వెళుతున్న లారీ అదే దారిలో ప్రయాణిస్తున్న బైకును వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం సంభవించినట్లు ఆయన తెలిపారు. మృతుడు అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన సత్తి శివానందరెడ్డి (43)గా గుర్తించామన్నారు. డ్రైవర్ రాజేష్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా రాహుల్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 55 వ పుట్టినరోజు వేడుకలను జిల్లాలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు.

నగరంలో కేక్ కట్ చేస్తున్న కొండేటి చిట్టిబాబు

మామిడికుదురు: నగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు.. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు,. అంబాజీపేట మండల ప్రెసిడెంట్ దొమ్మేటి వినోద్ కుమార్, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటేశ్వరరావు,వానరాశి దొరబాబు. తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకను పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు ఆదేశాల మేరకు గురువారం మండపేట పట్టణ మయూరి వద్ధాశ్రమంలో వద్ధులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పాడిశెట్టి సత్యనారాయణ, మండపేట మండల అధ్యక్షులు మగ్గం జాకబ్ రాజు, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు గేదెల శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురంరూరల్:** రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో ఈదరపల్లి హరి మనోవికాస కేంద్రంలో పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలకు మిఠాయిలు, బిస్కెట్లు, ఫ్రూట్స్, చాక్లెట్లు పంచి పెట్టారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి వంటెద్దు బాబి,జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల ప్రసాద్, వస్కా బాబు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీ

ప్రజాశక్తి - కొత్తపేట

ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చిన సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తపేట నియోజకవర్గానికి సంబంధించి 11 గ్రామపంచాయతీ కార్యదర్శుల బదిలీ అయ్యారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 47 మంది కార్యదర్శులు బదిలీ అయ్యారు. ఇందులో ఐదేళ్లు పూర్తిచేసుకున్న వారు 26 మంది ఉండగా రిక్వెస్ట్ బదిలీలు 21 జరిగాయి. ఇవేగాక మరికొన్ని వేరే జిల్లాల బదిలీలు కూడా కూడా జరిగాయి. కొద్ది నెలల క్రితం గ్రామపంచాయతీ గ్రేడ్-3, 4 కార్యదర్శులతో పాటు సచివాలయ గ్రేడ్ - 5 కార్యదర్శిలకు,పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ లకు ఉద్యోగోన్నతులు వచ్చాయి. ఆ సమయంలో గ్రేడులతో సంబంధం లేకుండా నియామకాలు జరిగాయి. అయితే తాజాగా పంచాయతీరాజ్ కమిషనర్ ఏ గ్రేడ్ కార్యదర్శి ఆ గ్రేడ్ లోనే పనిచేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

డ్రగ్స్ రహిత సమాజానికి సహకరించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ఐ ఎం.అశోక్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక గంగిరెడ్ల కాలనీలో ఆయన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వాడుకోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అలాగే యువత డ్రగ్స్ సేవించి వాహనాలను అతి వేగంగా నడుపుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అలాగే సమాజ హితానికి వ్యతిరేకంగా ఎవరు ప్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని, ఎక్కడైనా ఉంటే వెంటనే తొలగించాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలని ఆందోళన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

తమ గ్రామానికి తాగునీరు అందించాలంటూ గురువారం చల్లపల్లి పంచాయతీ వైరు పేటకు చెందిన గ్రామస్తులు మహిళలు ఆందోళన నిర్వహించారు. ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించి ఆందోళనకు దిగారు. తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు తక్షణం తమకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిఎస్‌పి ఇన్ ఛార్జ్ పొలమూరి మోహన్ బాబు మద్దతు ఇచ్చారు. అధికారుల నిర్లక్ష్యంతో కుళాయిల ద్వారా సరఫరా చేసే తాగునీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాగు నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు పడుతున్న తాగునీటి ఇబ్బందులపై ఆర్ డబ్ల్యుఎస్ అధికారులు స్పందించి సాయంత్రానికి కుళాయిల ద్వారా తాగునీటిని గ్రామస్తులకు అందించారు. ఆందోళనలో మాజీ వైస్ ఎంపిపి బడుగు మేరీ కుమారి, బిఎస్‌పి నాయకులు పిడిఎస్. రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

టిడిపి బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు దోహదం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

టిడిపిని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడానికి సంస్థాగత ఎన్నికలు దోహదం చేస్తాయని ఎన్నికల పరిశీలకులు వేగిరాజు వెంకట సత్యనారాయణ రాజు పేర్కొన్నారు.నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డులలో గురువారం పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 2 వ వార్డు అధ్యక్షుడిగా కాశి రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శిగా కన్నీడి రవి కేశవ, 3వ వార్డ్ అధ్యక్షుడిగా పెన్మత్స సురేష్ వర్మ, కార్యదర్శిగా పత్సమట్ల ధర్మరాజు, 4వ వార్డ్ అధ్యక్షుడిగా కాకి మాణిక్యాల రావు, కార్యదర్శిగా ర్యాలీ ప్రసాద్, 5వ వార్డ్ అధ్యక్షుడిగా ములపర్తి బాలకృష్ణ, కార్యదర్శిగా దొడ్డిపట్ల శ్రీరామచంద్రమూర్తి, 10వ వార్డ్ అధ్యక్షుడిగా సానబోయిన మణి నాగ కుమార్, కార్యదర్శిగా రెడ్డి వేదమూర్తి, 13వ వార్డ్ అధ్యక్షురాలిగా పెదపూడి రుక్మిణి, కార్యదర్శిగా శీలం శ్రీనివాసరావు, 14వ వార్డ్ అధ్యక్షుడిగా మాదాల పరంకుశం, కార్యదర్శిగా ముషిణి వెంకటకష్ణ, 15వ వార్డ్ అధ్యక్షుడిగా యేడిద శివ సత్యనారాయణ, కార్యదర్శిగా రామాయణం పల్లంరాజు, 17వ వార్డు అధ్యక్షురాలిగా బొక్కా రుక్మిణి, కార్యదర్శిగా పెన్మత్స రమేష్, 18వ వార్డు అధ్యక్షుడిగా నిమ్మకాయల విశ్వేశ్వరరావు, కార్యదర్శిగా అన్నాబత్తుల చంద్రమౌళి ఎన్నికయ్యారు. వీరితో పాటు పది మంది సభ్యులతో కార్యవర్గాన్ని ప్రతి వార్డుకు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టి.వెంకట్రావు చిత్రపటం వద్ద యుటిఎఫ్ నాయకుల నివాళి

వెంకట్రావు మృతికి యుటిఎఫ్ నాయకుల ఘన నివాళి

ప్రజాశక్తి - అమలాపురం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ పూర్వపు అధ్యక్షులుగా పని చేసిన తెల్లమేకల వెంకట్రావు గురువారం రాజమహేంద్రవరం సమీపంలో గల పుణ్యక్షేత్రం గ్రామంలో మరణించారు. వెంకట్రావు మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటని, చురుకైన కార్యకర్తలను తయారుచేయడంలో అయన దిట్ట అని, ఆయన మతికి యుటిఎఫ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా శాఖ పక్షాన అమలాపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, పి.సురేంద్ర ఎమ్‌టివి.సుబ్బారావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవధ్యక్షుడు పెంకే వెంకటేశ్వరవు, జిల్లా కార్యదర్సులు బి.చంద్రకళ, జివి.రమణ, సిహెచ్.కేశవరావు, పెన్నాడ శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, కె.రేణుకా ప్రసాద్, బియన్.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

కాపవరంలో విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల అందజేత

ప్రజాశక్తి - రామచంద్రపురం

కాపవరం హైస్కూల్‌లో ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు గురవారం ఉచితంగా సైకిల్లు పంపిణీ చేశారు. సర్పంచ్ యనమదల మంగదేవి చేతులు మీదుగా కందులపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి వెంకట ప్రవీణ్, వినకోటి రాజేష్, వేలుపుకొండ మణికంఠ సాయి ప్రభాస్‌లకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు రెడ్నం సతీష్, విద్యా కమిటీ ఛైర్మన్ గీసాల వీర వెంకట రామ్ ప్రసాద్, హెచ్‌ఎంముమ్మిడి సత్యనారాయణ, ఉపాధ్యాయులు వాసంశెట్టి వెంకట రమణ, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పాలిక శ్రీరామలక్ష్మి,స్కూల్ మాజీ వైస్ ఛైర్మన్ అడపా రాంబాబు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఏడిద సీతానగరంలో భారీ అన్నదానం

ప్రజాశక్తి - మండపేట

ఏడిద సీతానగరం రోడ్డులో ఉన్న దేవాలయం వద్ద గురువారం భారీ అన్నదానం జరిగింది. విద్యా గణపతి, సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ప్రసన్న అభయాంజనేయ స్వామి వార్ల ఆలయం ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. యాత్రికులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రూ.60 వేల సాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విలసవిల్లి పెదమర్రిలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు పూర్తిగా దగ్ధమై కట్టుబట్టలతో మిగిలి ఉన్న బాధిత కుటుంబానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు.అ గ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన సాదు శేషవేణి కుటుంబానికి అమలాపురం, ఉప్పలగుప్తం మండల జనసేన పార్టీ నాయకులు సమకూర్చిన రూ.60 వేలును గురువారం ఆ కుటుంబానికి నాయకులు అందజేసి అండగా నిలిచారు. ఆర్థిక సాయం అందించిన వారిలో జనసేన నాయకులు నల్లా శ్రీధర్, కల్వకొలను తాతాజీ, యాళ్ళ నాగ సతీష్, ఇసుకపట్ల రఘుబాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, ఆకుల సూర్య నారాయణ మూర్తి, చిక్కం సూర్య మోహన్, ఆకుల బుజ్జి కడియం సందీప్, కుంపట్ల రమేష్ తదితరులు ఉన్నారు.

సాయం అందిస్తున్న నాయకులు

పాస్‌పోర్టు పోయినది

ఏలేశ్వరం మండలం, తిరుమాలి గ్రామానికి చెందిన పిల్లా అన్నయమ్మ, W/o. యేసయ్య అను నాకు సంబంధించిన **P0435086** నెంబరు గల పాస్‌పోర్టును తీసుకుని ది. 15-06-2025వ తేదీన మా ఇంటి దగ్గర నుండి జగ్గంపేట వచ్చి జిరాక్స్ తీయించే క్రమంలో పోయినది. దొరికిన వారు ఈక్రింది నెంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వగలరు.

ఫోన్ : 7989545390

పలుచోట్ల యోగాంధ్ర

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల యోగాంధ్ర కార్యక్రమం గురువారం నిర్వహించారు. వివరాలు ఇవి..

అమలాపురం: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపి గంటి హరీష్ అన్నారు. స్థానిక కిమ్స్ ఆసుపత్రి ప్రాంగణం నందు అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించు కొని యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు ప్రభు త్వ సిబ్బంది వైద్యులతో ప్రజలు పెద్దఎత్తున యోగాసనాలు వేశారు. ఎంఎల్‌ఎ అయితా బత్తుల ఆనందరావు, జెసి టి.నిషాంతి, కిమ్స్ వైద్య సంస్థల ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు ప్రసంగించారు. కార్యక్రమంలో అముడ ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, తహశీల్దార్ అశోక్ కుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీ విశ్వేశ్వరరావు, ప్రజా ప్రతి నిధులు విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **అంబాజీపేట:** స్థానిక హైస్కూల్ గ్రౌండ్ నందు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం యోగా ట్రైల్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎడిఎ బోసు బాబు, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ జి.శ్రీమరావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** ఈదరాడ హై స్కూల్, 8వ తరగతి విద్యార్థులు 'యోగ మాసో త్సవంలో భాగమూ గురువారం 'యోగ అంటే ఆరోగ్యం' పెయింటింగ్ చిత్రాలు వేసి ప్రదర్శించారు. హెచ్‌ఎం జి.సాయిబాబా, డ్రాయింగ్ టీచర్ బత్తుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్ చిత్రాలు అవగాహన కల్పించడానికి ఎంతో దోహదపడతాయని హెచ్‌ఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. **రామచంద్రపురం:** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 1000 మంది విద్యార్థులతో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.ఎల్. రావు మాట్లాడుతూ యోగా ప్రక్రియ ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామి హుండీ ఆదాయం రూ.51 లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం హుండీ ఆదాయం 85 రోజులకు రూ. 51,50,542 వచ్చినదని ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ గురువారం తెలిపారు అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సహాయ కమిషనర్ ఎంకెటివిఎన్. ప్రసాద్, అమలాపురం ఇఒ ఆర్.శ్రీనివాస్ పర్యవేక్షణ లో జరిగిన హుండీల లెక్కించారు. లెక్కింపులో విదేశీ కరెన్సీ యూఎస్ఎ డాలర్స్ 13, యుకె పౌండ్స్ 10, మలేషియా రింగిట్స్ 9, కువైట్ దినార్ 1.50, బంగారం.8.600 గ్రాములు, వెండి1.85 గ్రాములు లభ్యమైనదన్నారు ఈ లెక్కింపులో అర్చక స్వాములు, గ్రామస్థులు, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, బ్యాంక్ ఆఫ్ బరోడా, అప్పనపల్లి ఉద్యోగులు పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ తెలిపారు.

వెంకన్నకు వెండి కిరీటం అందజేత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామికి గురువారం కొత్తగూడెం జిల్లా మణుగూరు చెందిన రాయపురెడ్డి ప్రవల్లిక, వారి కుటుంబ సభ్యులు 150 గ్రాముల వెండి కిరీటాన్ని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు. కోస్టల్ బ్యాంక్ రావులపాలెం శాఖ కోస్టల్ బ్యాంక్ క్లస్టర్ హెడ్ ఉప్పులూరి హరిప్రియ, బ్రాంచ్ మేనేజర్ బాలకృష్ణ, సిబ్బంది, లోవ ప్రసాద్ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి 500 లీటర్ల సామర్థ్యం గల అధునాతన వాటర్ కూలర్లను విరాళంగా అందజేశారు.

విద్యా మిత్ర కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నతులుగా ఎదగాలని ఎంపిటిసి సభ్యురాలు సలాది సురేఖారాణి కోరారు. విలసవిల్లి పంచాయతీ గోకనవిల్లి ఎంపిపి పాఠశాలలో గురువారం హెచ్‌ఎం కె.నవీన్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యా మిత్ర కిట్లను ఎంపిటిసి సభ్యురాలు సురేఖా రాణి అందజేశారు.

ఎంపీ హరీష్‌ను కలిసిన జనసేన నేతలు

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

ఆపరేషన్ సింధూర్ పై ప్రపంచ వేదికలపై గళం వినిపించి అమలాపురం చేరుకున్న ఎంపీ గంటి హరీష్ని అమలాపురం నియోజ కవర్గం నాయకులు నల్లా శ్రీధర్, కలవకొలను తాతాజీ, ఇసుకపట్ల రఘుబాబు, ఇతర నాయకులు ఆధ్వర్యంలో కలిసి గురువారం అభినందనలు తెలియజేశారు. అనంతరం నియోజవర్గం లో ఉన్న సమస్యలు, కూటమిగా ముందుకు వెళ్ళే విధానాలు గురించి ఎంపీ, జనసేన నేతలు మధ్య చర్చలు జరిగాయి. ఎలాంటి ఇబ్బందులన్నా తన దృష్టికి తీసుకురావాలని జనసేన నేత నల్లా శ్రీధర్‌కి ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు కాకినాడ, జగన్నాధపురం, రామారావుపేట, కడారివారి వీధి, డో.నెం.61-3-31 వాస్తవ్యులు యిమంది చంద్రరావు గారి కుమారుడు **అచ్యుత శివకుమార్** గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఇందులో చూపబడిన ఆస్తి అనగా కాకినాడ, రామారావుపేట, జగన్నాధపురం, కడారివారి వీధిలో వున్న 199 చ॥గ॥లు (కాని కొలత ప్రకారం 206.50 చ॥గ॥లు)ను కొనుగోలు చేయుటకు నా క్లయింటు నిశ్చయించుకొని యున్నారు. సదరు ఆస్తి ప్రప్రధమంగా యిమంది అచ్చియ్యగారు ది.17-05-1961 (దస్తావేజు నెం.2526/1961) రీత్యా గిడుతూరి అప్పలనరసయ్య గారి వద్ద నుండి క్రియం పొంది తదాది నుండి అనుభవిస్తూ 1978 సం॥లో వారి మనరాణనంతరం మరియు వారి భార్య అమ్మన్న గారు ది.07-08-1990 మరణానంతరం వారి ముఖ్య వారసులైన యిమంది సాయిబాబు, రంగారావు, బాబూరావు గార్లకు హిందూ వారసత్వ రీత్యా దఖలుపడి దర్మిలా వారు ది.24-04-1991 తేదీన దస్తావేజు నెం.1959/1991 నాలుగు వాటాలు వేసుకొని దర్మిలా అందలి 'ఎ' షేర్ హోల్డరు అయిన యిమంది సాయిబాబు గారు వారి వాటాను అనగా 51 1/3 చ॥గ॥లను పసగాడి రూపవాణి గార్కి ది.06-04-1993 దస్తావేజు నెం.1771/1993 రీత్యా క్రియ దస్తావేజు రీత్యా అమ్మవేయగా దర్మిలా ఇంకా కొంత ఆస్తి సాయిబాబా గార్కి ఉమ్మడి ఆస్తిగా చూపబడిన 'డి' షేరు 55 5/9 చ॥గ॥లు నందు 1/3 షేరు మిగిలియున్నది. సదరు రీత్యా ఆపై వాళ్ళకు దఖలుపడగా దర్మిలా (1) సాయిబాబు, (2) రంగారావు, (3) బాబూరావు మరియు శ్రీమతి పసగాడి రూపవాణి గార్లు కలిసి ది.31-12-2000 సం॥రం తేదీన కాకినాడ పురపాలక సంఘం కమీషనరు వారి వద్ద నుండి BRS No.295/98283 ప్లాను పొంది మూడు పోర్షన్ల G+1 డాబాను నిర్మించి దర్మిలా కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ రికార్డులలో డోర్ నెం.61-3-30, 61-3-31/1, 2, 3, R.S.No.90/4A, బ్లాక్ నెం.61, వార్డ్ నెం.26 (అసెస్‌మెంట్ నెం.1060018572, 1060018604, 1060018632, 1060018669) ర్లుగా నమోదు చేయించుకొని యీరోజు వరకు కూడా అనుభవిస్తూ యున్నారు.

కావున సదరు ఆస్తి నా క్లయిటు కొనుగోలుపై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, కోర్టు దావాలు వగైరా, తనఖాలు వున్న యెడల యీరోజు లగాయతు వారంరోజుల గడువులోగా డాక్యుమెంటరీ ప్రూఫ్‌తో నిరూపించవలెను. లేనియెడల సదరు పైన చూపిన ఆస్తి నిర్వివాద నిష్పేచీ ఆస్తిగా భావించబడును. తర్వాత జరగబోవునవి ఏవీ నా క్లయింటును బైండు చేయబోవని యిందు మూలముగా తెలియజేయడమైనది.

కాకినాడ
ది.19-06-2025

వేగుళ్ళ వెంకటరమణమూర్తి
అడ్వకేట్, డో.నెం.9-4-4, గాంధీనగర్, కాకినాడ, సెల్: 9866033899

గ్రామపంచాయతీ కార్యాలయం, నాగులాపల్లి

టెండరు నోటీసు

రి.క. నెం.2025 **తేది.20-06-2025**

కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం, నాగులాపల్లి గ్రామపంచాయతీకి 2025-26 సంవత్సరమునకు అవసరమగు ఈ క్రింది పేర్కొన్న సేవలు మరియు సరఫరాలకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయు చివరి తేదీ 25-6-2025 మధ్యాహ్నం 3 గంటల వరకూ టెండర్లు స్వీకరించడడి అప్పటికి హాజరులో ఉన్న టెండరుదారుల సమక్షమున ఈ దిగువ సంతకము చేసిన అధికారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ పంచాయతీ సీల్డు టెండర్లు తెరువబడును. ఆసక్తి గలవారు టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకోవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. టెండర్లు వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని పంచాయతీ కార్యదర్శి వారికి అధికారం కలదు.

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్యం నిమిత్తం 6 మంది స్వీపర్ సేవలు అందించుటకు	రూ.100/-
2	ట్యాంక్ ఆపరేటర్‌గా 1 వ్యక్తి సేవలు	రూ.100/-
3	శానిటరీ మేస్త్రీగా సేవలు అందించుటకు 1 వ్యక్తి	రూ.100/-

గమనిక: నిధుల లభ్యతను బట్టి పేమెంట్లు చెల్లించబడును. అయిటమ్‌లపై అధికారుల అనుమతి లోబడి.

శ్రీమతి వి.గౌరీ రాజేశ్వరి
సర్పంచ్, నాగులాపల్లి

సం/- **రెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి**
గ్రామపంచాయతీ, నాగులాపల్లి

In the Court of the IV Addl. Dist. Judge, Kakinada

M.V.O.P. 123/2023

Between:
Badireddy Venkata Ramana, S/o. Surya Rao, Hindu, aged 54 years, Private Employee, Resident of D.No. 01-161-2, Kobbari Chettu Peta, Challangi peta (V), Tallarevu Mandal
...Petitioners

AND

1. Dasari Rama Tulasi, W/o. Satyanarayana, Hindu, aged 40 years, Golivari Street, Samalkota Town and Mandal, Owner of Hero Motor Cycle bearing No. AP 39 QW 7362.
...1st Respondent

In the above matter the above Ist Respondent is avoiding to take court summons intentionally so you are here by attend before the Hon'ble Court **on 22-07-2025 at about 10.30 AM** either in person or by Advocate counsil. Otherwise in your absence further proceedings follows.

S.NOOKA RAJU
Advocate for the Petitioner
7-1-27/2, Seshagirirao Street
Ramaraopeta,
Kakinada Kakinada-533004, A.P.
Dt: 12-06-2025 Cell: 9848524409

In the Court of the 3rd Additional District Judge at Kakinada

O.P. No. 276/2022

Between:
Anisetti Venkata Ganesh ***...Petitioner***

AND

Anisetti Dhanalakshmi @ Bhumula Dhanalakshmi and another ***...Respondents***

To:
R-1: Anisetti Dhanalakshmi @ Bhumula Dhanalakshmi, W/o. Anisetti Venkata Ganesh, D/o. Bhumula Rambabu, R/o. Block No. 14, SF-6, Rajeev Gruhakalpa, Kakinada Urban Mandal.

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 03-07-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వెలుగొట్ల శ్రీనివాస్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9989749211

IN THE COURT OF THE III ADDL DISTRICT JUDGE :: NANDYAL

I.A.No.228/2020 IN AS. No. /2020

Cosmos Aluminum Private Limited,
Rep.by its Managing Director,
Tumati Sreenivasa,
Presently Dayana Srinivas
S/o Narasimha Murthy, aged 45 years,
R/o D.No. 2 Anjaneya Nagar, Kakinada
.... Petitioner

-VERSUS-

1) Pola Vara Prasad, S/o. Chinna Venkata Guruvaiah, aged 45 years, Hindu, Business, R/o D.No. 25/1672C R.S. Road, Nandyal Town and District.

2) Tumati Sreenivasa Rao, aged 45 years, Managing Director, Cosmos Aluminum Private Limited, Sy.No.190/2A

3) Anne Srinivas Sai Kumar aged 61 years director, Cosmos aluminium private limited Sy.No. 190/2A

4) Anne Sita Maha Lakshmi, aged 50 years, Managing Director, Cosmos aluminium private limited Sy.No. 190/2A.

2 to 4 are above address Kotapadu Village Pedaraya varam (post) Rangampeta Mandal Kakinada East Godavari District.

..... Respondents

Notices to 2 to 4 Respondents

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ పై నెంబరు పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేసినందు వల్లను, sec 5 లిమిటేషన్ కోరి అందు నిమిత్తం 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీ పైన పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులను జారీ చేయుటకు ఇచ్చిన కోర్టు ఉత్తర్వు మేరకు 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు ఏమైనా ఆక్షేపనలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ఖుద్దుగా గాని వకీల్ ద్వారా గాని 14-7-2025 తేదీన ఉదయం 10.30 గం.లకు హాజరుఅయి మీ అక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనంతటా పై కోర్టువారు మీ పరోక్షమందు దావ ను పరిష్కరించుదురని యిందుమూలము గా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా 14-7-2025

S. ఫణింద్ర నాథ్
పిటిషనర్ పరం అడ్వకేట్,
నంద్యాల

IN THE COURT OF THE III ADDL DISTRICT JUDGE :: NANDYAL

I.A.No.230/2020 IN AS. No. /2020

Cosmos Aluminum Private Limited,
Rep.by its Managing Director,
Tumati Sreenivasa,
Presently Dayana Srinivas
S/o Narasimha Murthy, aged 45 years,
R/o D.No. 2 Anjaneya Nagar, Kakinada
.... Petitioner

-VERSUS-

1) Pasupula Sudhakar, S/o. Satyanarayana, aged 45 years, Hindu, Business, R/o Saravana Agencies, Nandyal Town and District.

2) Tumati Sreenivasa Rao, aged 45 years, Managing Director, Cosmos Aluminum Private Limited, Sy.No.190/2A

3) Anne Srinivas Sai Kumar aged 61 years director, Cosmos aluminium private limited Sy.No. 190/2A

4) Anne Sita Maha Lakshmi, aged 50 years, Managing Director, Cosmos aluminium private limited Sy.No. 190/2A.

2 to 4 are above address Kotapadu Village Pedaraya varam (post) Rangampeta Mandal Kakinada East Godavari District.

..... Respondents

Notices to 2 to 4 Respondents

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ పై నెంబరు పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేసినందు వల్లను, sec 5 లిమిటేషన్ కోరి అందు నిమిత్తం 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీ పైన పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులను జారీ చేయుటకు ఇచ్చిన కోర్టు ఉత్తర్వు మేరకు 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు ఏమైనా ఆక్షేపనలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ఖుద్దుగా గాని వకీల్ ద్వారా గాని 14-7-2025 తేదీన ఉదయం 10.30 గం.లకు హాజరుఅయి మీ అక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనంతటా పై కోర్టువారు మీ పరోక్షమందు దావ ను పరిష్కరించుదురని యిందుమూలము గా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా 14-7-2025

S. ఫణింద్ర నాథ్
పిటిషనర్ పరం అడ్వకేట్,
నంద్యాల

IN THE COURT OF THE III ADDL DISTRICT JUDGE :: NANDYAL

I.A.No.435/2020 IN AS. No. /2020

Cosmos Aluminum Private Limited,
Rep.by its Managing Director,
Tumati Sreenivasa,
Presently Dayana Srinivas
S/o Narasimha Murthy, aged 45 years,
R/o D.No. 2 Anjaneya Nagar, Kakinada
.... Petitioner

-VERSUS-

1) Kalva Siva Satyanarayana, S/o. Pullaiah, aged 52 years, Hindu, Business, R/o D.No. 28/203, Nandyal Town and District.

2) Tumati Sreenivasa Rao, aged 45 years, Managing Director, Cosmos Aluminum Private Limited, Sy.No.190/2A

3) Anne Srinivas Sai Kumar aged 61 years director, Cosmos aluminium private limited Sy.No. 190/2A

4) Anne Sita Maha Lakshmi, aged 50 years, Managing Director, Cosmos aluminium private limited Sy.No. 190/2A.

2 to 4 are above address Kotapadu Village Pedaraya varam (post) Rangampeta Mandal Kakinada East Godavari District.

..... Respondents

Notices to 2 to 4 Respondents

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీ పై నెంబరు పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు నోటీసులు జారీ చేసినను తీసుకొనక కాలయాపన చేసినందు వల్లను, sec 5 లిమిటేషన్ కోరి అందు నిమిత్తం 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీ పైన పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులను జారీ చేయుటకు ఇచ్చిన కోర్టు ఉత్తర్వు మేరకు 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు ఏమైనా ఆక్షేపనలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ఖుద్దుగా గాని వకీల్ ద్వారా గాని 14-7-2025 తేదీన ఉదయం 10.30 గం.లకు హాజరుఅయి మీ అక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనంతటా పై కోర్టువారు మీ పరోక్షమందు దావ ను పరిష్కరించుదురని యిందుమూలము గా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా 14-7-2025

S. ఫణింద్ర నాథ్
పిటిషనర్ పరం అడ్వకేట్,
నంద్యాల